క్లుప్తంగా

రాయితీపై జనుము, వరి విత్తనాలు

కుంటాల: మండలకేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో జనుము, వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ సట్ల గజ్జా రాం, సీఈవో నాగభూషణం ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 40 కేజీల జనుము బస్తా రాయితీపై రూ.2,510కి, 25 కేజీల వరి విత్తనాల బస్తా రాయితీపై రూ.1,075కి అం దిస్తున్నామని అన్నారు. కావాల్సిన రైతులు ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకాల జిరాక్స్‌లు తీసుకురావాలని సూచించారు. వరి విత్తనాల కోసం ఏఈవోల వద్ద టోకెన్ తీసుకొని రావాలని కోరారు.

భీమన్నకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న నాయకపోడ్ కులస్తులు

లోకేశ్వరం: మండలకేంద్రంలో ఆదివారం త మ కులదైవం భీమన్న ఆలయంలో ఆదివాసీ నాయకపోడ్ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పంటలు సమృ ద్ధిగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు.

అవతరణ వేడుకలు జయప్రదం చేయాలి

భైంసారూరల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతం చేయాలని ఎంపీ డీవో సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8:30 గంటలకు భైం సా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించనున్నట్లు పేర్కొ న్నారు. అందరూ హాజరవాలని కోరారు.

తానూరు: మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ వేడుక లకు ప్రజలు, సిబ్బంది రావాలని కోరారు.

కుంటాల: మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో సోమవారం ఉదయం 8:45 గంట లకు ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లింబాద్రి ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రజాప్రతినిధులు, ప్ర జలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలి

భైంసాటౌన్: పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యం లో సోమవారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విలాస్ గాదేవార్ తెలిపారు. ఈ మేరకు ఉదయం 9 గంటలకు పార్టీ కార్యా లయంలో జరిగే వేడుకల్లో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రొసీడింగ్ పత్రాలు అందించిన మాజీ ఎమ్మెల్యే




మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో కుభీర్ వాసులు

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రా మ ంలోని తన నివాసంలో ముధోల్ మాజీ ఎ మ్మెల్యే విఠల్‌రెడ్డిని ఆదివారం కుభీర్ మండ ల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలకేంద్రమైన కుభీర్‌లో విశ్వబ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి రూ.రెండు లక్షల నిధులు మంజూరైనట్లు తెలి పారు. కుభీర్‌లోని జైనలాబ్ గల్లీలో బోరు మోటారు కోసం రూ.1.50లక్షలు, బీసీ కాల నీలో పైప్‌లైన్ కోసం రూ.50వేలు మంజూర వగా ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. నిధు లు మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యేను కుభీర్ నాయకులు కలిసి సన్మానించారు.

భోసి హెచ్‌ఎంకు అవార్డు

తానూరు: పాఠశాలలో అందిస్తున్న సేవలకు గాను మండలంలోని భోసి శిశుమందిర్ పాఠ శాల హెచ్‌ఎం బండారి దత్తాత్రి.. తెలంగాణ శారద విద్యాపీఠం ప్రాంత అధ్యక్షుడు ఎం.తి రుపతిరావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని శారద దామంలో ఆదివారం బ్రహ్మకుటి సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. గత నెల 31 తేది నుంచి ఈనెల 2వ తేదీ వరకు రాష్ట్ర శిశుమందిర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశాలు జరు గుతున్నాయి. ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి సరికొండ దామోదర్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, కార్యదర్శి గోపాలకిషన్ తదితరులు ఉన్నారు.

అధ్వానంగా రోడ్డు



లోకేశ్వరం: మండలంలోని హవర్గ నుంచి మ న్మద్ గ్రామానికి వెళ్లే రోడ్డు వర్షానికి బురదమ యంగా మారింది. రాకపోకలు సాగించేం దుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధి కారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

డ్రెయినేజీలో చెత్త తొలగించరూ..!



డ్రెయినేజీలో చెత్తను చూపుతున్న కాలనీవాసులు

భైంసాటౌన్: పట్టణంలోని రాంనగర్‌లో ఉన్న డ్రెయినేజీలు నిండిపో యాయి. సకాలంలో పూడిక తొలగించకపోవడంతో చెత్తాచెదారం పేరుకు పోయి మురుగునీరు ముందుకెళ్లడం లేదు. దీంతో దుర్గంధం వెదజల్లడం తోపాటు పందుల సంచారం పెరిగిందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు సమస్య పరిష్కరించాలని విన్నవిస్తున్నారు.

స్తంభాలు వేశారు.. లైన్ మరిచారు



కడెం: మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన తాటి సంజీవ్ పటేల్, తాటి రుక్మిణిదేవి, ఇతినేని వెంకటవ్వ తమ వ్యవ సాయ మోటార్లకు విద్యుత్ లైన్ కోసం 2023లో డీడీలు చెల్లించారు. దీంతో అప్పటి ఏఈఈ సుమన్‌కుమార్ కొత్త స్తం భాలు వేయించారు కానీ లైన్ ఏర్పాటు చేయలేదు. ఉన్నతాధి కారులు స్పందించి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అయ్యే లా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రోడ్డుపైనే రాళ్లు, మట్టి



లక్ష్మణచాంద: మండలకేంద్రం నుంచి పొట్టపెల్లి, రాచాపూర్, వడ్యాల్ గ్రామాల మీదుగా కనకాపూర్ వెళ్లే మార్గంలో ప్రధానరోడ్డుపైనే రైతులు వరిధాన్యం ఆరబెట్టారు. వర్షపునీరు లోనికి వెళ్లకుండా ధాన్యంపై టార్పాలిన్లు కప్పి కుప్పల చుట్టూ మట్టి పోసి రాళ్లను ఉంచారు. కానీ పంటను అమ్ము కున్న కొందరు రైతులు.. రోడ్డుపై ఉన్న మట్టిని, బండరాళ్లను తొలగించకుండా వదిలేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బురదగా మారిన మట్టి, బండరాళ్లతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రైతులు రోడ్డుపై వేసిన మట్టి, రాళ్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

మద్దతు పెరిగె.. అన్నదాత మురిసె



లక్ష్మణచాందలో సాగవుతున్న మొక్కజొన్న

- 14 రకాల పంటలకు ధరలు పెంపు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- జిల్లాలో 1.94 లక్షల మందికి లబ్ధి

లక్ష్మణచాంద: కేంద్ర ప్రభుత్వం 14 రకాల పం టలకు కనీస మద్దతు ధర పెంచిన విషయం తెలిసిందే. ఏటా వానాకాలం పంటల సాగుకు మం దు కేంద్ర ప్రభుత్వం పంటల మద్దతు ధరను పెం చుతుంది. దీంతో ఖరీఫ్ సీజన్‌లో మార్కెటింగ్ నుం చి ఈ పంటల ధరలు అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, పెరిగిన పంట పెట్టుబడు లతో నష్టపోయిన రైతులు.. పెరిగిన ధరలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ధరల పెంపు క్వింటాల్‌కు ఇలా..

కేంద్ర ప్రభుత్వం వివిధర రకాల పంటలకు క్విం టాల్‌కు ధరలు పెంచింది. వరి పంటకు క్విం టాల్‌కు రూ.69, జొన్నలకు రూ.328, సజ్జలకు రూ.150, రాగులకు రూ.596, మొక్కజొన్నకు రూ.175, కందులకు రూ.450, పెసర్లకు రూ.86, మినుములకు రూ.400, వేరుశనగకు రూ.480, పొద్దుతిరుగుడు గింజలకు రూ.441, సోయాబీన్‌కు రూ.436, కుసుమాలకు రూ.579, వలిసెలకు రూ.820, పత్తి మధ్య రకం పింజా రూ.589, పొడవు రకం పింజాకు రూ.589 పెంచింది.

జిల్లాలో సాగు ఇలా..

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 4 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయనున్నట్లు ప్రాథమికంగా అంచనా వేసి నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, లక్ష ఇరవై వేల ఎకరాల్లో వరి, లక్ష పదివేల ఎకరాల్లో సోయాబీన్, 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న, ఏడు వేల ఎకరాల్లో కంది, ఇతర పం టలు మూడు వేల ఎకరాల్లో సాగు చేయనున్నారు.

పెరిగిన ధరలు ఇలా..

పంట రకం	పాత ధర	కొత్త ధర
వరి సాధారణ రకం	రూ.2300	రూ.2369
హైబ్రిడ్ రకం	రూ.2320	రూ.2389
జొన్నలు హైబ్రిడ్ రకం	రూ.3371	రూ.3699
మల్‌దాని రకం	రూ.3421	రూ.3749
సజ్జలు	రూ.2625	రూ.2775
రాగులు	రూ.4290	రూ.4886
మొక్కజొన్న	రూ.2,225	రూ.2400
కందులు	రూ.7550	రూ.8000
పెసలు	రూ.8682	రూ.8768
మినుములు	రూ.7400	రూ.7800
వేరుశనగ	రూ.6783	రూ.7263
పొద్దుతిరుగుడు	రూ.7280	రూ.7721
సోయాబీన్	రూ.4892	రూ.5328
కుసుమలు	రూ.9267	రూ.9846
వలిసెలు	రూ.8717	రూ.9537
పత్తి		
మధ్యరకం పింజా	రూ.7121	రూ.7710
పత్తి పొడవు పింజా	రూ.7521	రూ.8110

పెరిగిన ధరలతో లక్ష 94 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

సంతోషంగా ఉంది



కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధరలు పెంచడం సంతోషంగా ఉం ది. దీంతో వివిధ రకాల పం టలు సాగుచేసే రైతులకు మేలు జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వానికి రైతుల తరఫున కృతజ్ఞతలు.

– పోతుగంటి సాయన్న, రైతు, పొట్టపెల్లి

రైతులకు మేలు



కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు సాగు చేసే 14 రకాల పంటల మద్దతు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో రైతులకు మేలు జరిగి జిల్లాలో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

– అంజిప్రసాద్, డీఏవో

పేద కుటుంబానికి చేయూత



సరుకులు అందిస్తున్న సభ్యులు

మామడ: మండలంలోని పోతారం గ్రామానికి చెం దిన రేణి భీమేశ్ కుటుంబానికి గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ అండగా నిలిచింది. వివరాల్లోకి వెళితే.. భీమేశ్ మూడేళ్ల కిందట గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు ఏర్పాట్లలో భాగంగా జిల్లా కేంద్రానికి వెళ్తుండగా బైక్‌పై నుంచి పడిపోయాడు. వెన్నెముకకు బలమైన గాయం కావడంతో మంచానికే పరిమితం అ య్యాడు. దీంతో కుటుంబపోషణ భారం అతడి భా ర్యపై పడింది. ఈ విషయం తెలిసి గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ కడారి నరేశ్.. నాలుగు నెలలకు సరిపడ రూ.10 వేల విలువైన నిత్యావసర సరుకు లు పంపించగా.. ఆదివారం వాటిని సభ్యులు బాధిత కుటుంబానికి వారి ఇంటికి వెళ్లి అందిం చారు. ఫౌండేషన్ మేనేజర్ శ్రీని వాస్, జ్ఞానేశ్వర్, నరేందర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



సన్మాన గ్రహీతలతో అసోసియేషన్ సభ్యులు

కడెం: ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువత అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజల మన్న నలు పొందాలని లింగాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(లేవా)గౌరవ అధ్యక్షుడు దానవేని మల్లేశ్, అధ్యక్షుడు బొమ్మిడి మహేశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపూర్ గ్రామపంచా యతీ కార్యాలయంలో ఇటీవల ఉపాధ్యాయులు గా, ఆర్మీ, జూనియర్ అసిస్టెంట్, మెడికల్ అసిస్టెం ట్లుగా ఉద్యోగాలు సాధించిన పలువురు యువత, వారి తల్లిదండ్రులను అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లేవా అసోసియేషన్ కార్యదర్శి ఉప్పులూటి గంగారం, సభ్యులు కుర్ర శేఖర్, డజ్జు యాదవ్, మేకార్తి సురేందర్, బొమ్మిడి రాజేందర్, కుర్ర గంగాధర్, రమేశ్, దానవేని దీపక్, బోయిని వెంకటేశ్, కిశోర్, సురేశ్, రమేశ్, తుమ్మ నరేశ్, తుమ్మ నవీన్, వీడీసీ చైర్మన్ గాండ్ల శ్రీనివాస్, గ్రామస్తులు లచ్చన్న, నారాయణ తదితరులు ఉన్నారు.

అభ్యుదయ రైతులకు పత్తి విత్తనాలు

నిర్మల్‌చైన్‌గేట్: అభ్యుదయ రైతులకు పత్తి విత్త నాలు అందజేస్తామని ఆదిలాబాద్ వ్యవసాయ స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బీ రాంప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం 'నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. గ్రామగ్రామాన ఎంపిక చేసిన రైతు లకు కొద్ది మొత్తంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధనా స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసిన ముగ్గురు నుంచి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాన్ని జూన్ 2న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కాను న్నట్లు తెలిపారు. నాణ్యమైన విత్తనాన్ని సాగు చేసిన రైతులు తాము పండించిన ధాన్యాన్ని విత్తనాల కిం ద తోటి రైతులకు తక్కువ ధరకే ఇవ్వాల్సి ఉంటుం దని పేర్కొన్నారు. ఎంపికైన రైతులకు విత్తనోత్ప త్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సల హాలు, సూచనలు ఇస్తారని తెలిపారు. రానున్న రెం డు, మూడేళ్లలో ప్రతీ గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ విత్తన భద్రతలో మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాల న్నదే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు.

'కబ్జాపై నిర్లక్ష్యం సరికాదు'

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె గ్రామంలో ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేస్తున్న విష యమై గత నెల 26న తహసీల్దార్, ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ఆర్.ఉపాలి అన్నారు. ఆదివారం పట్టణంలో విలేకరులతో మా ట్లాడారు. భూకబ్జాపై నోటీసు ఇచ్చి విచారణ చేయ డంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాద న్నారు. పీవోటీ 1977 చట్టం ప్రకారం ప్రభుత్వ భూమి కొనవద్దని నిబంధనలు చెబుతున్నాయని అన్నారు. వెంటనే విచారణ చేసి ప్రభుత్వ భూమికి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాలకు ఇంటి నెంబర్లు ఇచ్చిన గోసంపల్లె, దిలావర్‌పూర్ పంచాయతీ కార్య దర్శులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రమాదకర గుంత పూడ్చరూ..



భైంసారూరల్: మండలంలోని గుండేగాం గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఎదుట సీసీరోడ్డుపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలు సాగిం చే కాలనీవాసులు గుంతలో పడి గాయాల పాలవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

సబ్‌స్టేషన్ నిర్మించేదెన్నడో..!

- రెండేళ్ల కిందట కమల్‌కోట్‌లో శిలాఫలకం
- నిధులు మంజూరు కాక నిలిచిన పనులు
- గోస పడుతున్న ఆరు గ్రామాల ప్రజలు



సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం

మామడ: మండలంలోని ఆరు గ్రామాల ప్రజలకు విద్యుత్ కష్టాలు తీర్చేందుకు రెండేళ్ల కిందట కమల్ కోట్–ఆదర్శనగర్ గ్రామాల నడుమ 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు శిలాఫలకం వేసి వదిలేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.1.10 కోట్లతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిన ప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. వీలైనంత త్వరగా నిధులు సమకూర్చి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రస్తుతం తరచుగా అంతరాయం..

కమల్‌కోట్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ లేకపోవడంతో ఈ ఆరు గ్రామాలు(కమల్‌కోట్, ఆదర్శనగర్, పెం బర్తి, శాంతినగర్, కమల్‌కోట్‌తండా, అనంతపే ట్)కు లక్ష్మణచాంద మండలంలోని చింతల్‌చాంద, మామడ మండలంలోని పొన్కల్ గ్రామాల సబ్‌స్టే షన్ల నుంచి విద్యుత్ సరఫరాను కొనసాగిస్తున్నారు. దీంతో తరచుగా సరఫరాలో అంతరాయం ఏర్పడు తోంది. కమల్‌కోట్‌లో 11కేవీ సబ్‌స్టేషన్ నిర్మిస్తే గృ హావసరాలకు, వ్యవసాయానికి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయవచ్చని విద్యుత్ అధికారులు పేర్కొంటున్నారు. కమల్‌కోట్ తోపాటు మిగతా గ్రామాలు గోదావరికి సమీపం లోనే ఉన్నాయి. గోదావరి నీటిని విద్యుత్ మోటార్ల ద్వారా పంటలకు అందిస్తారు. ఇక్కడ సబ్‌స్టేషన్ మంజూరు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని రైతులు అంటున్నారు.

కష్టాలు తీర్చేందుకు..

మండలంలోని కమల్‌కోట్, ఆదర్శనగర్, పెంబ ర్తి, శాంతినగర్, కమల్‌కోట్‌తండా, అనంతపేట్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో ఓవర్‌లోడ్ కారణం గా ఇబ్బంది పడుతున్నామని ఆయా గ్రామాల రైతు లు.. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు విన్న వించారు. స్పందించిన అధికారులు కమల్‌కోట్–ఆ దర్శనగర్ గ్రామాల సమీపంలో సర్వే నెంబర్ 131లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఎకరం భూమిని కేటాయించారు. సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం 1.10కోట్లతో ప్రతిపాదనలు ఉన్నతాధికారు లకు పంపించారు.

ఎన్నికల వేళ హామీ..

ఎన్నికల వేళ ప్రచార సమయంలో కమల్‌కోట్ వి ద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయిస్తామని తరచుగా చెప్పే అధికారులు.. తర్వాత పట్టించుకోవడం లే దని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఈ ఆరు గ్రామాల ప్రజలకు గృహ, వ్యవసాయభూములకు కష్టాలు తీరనున్నాయి.

నిధులు మంజూరు చేయాలి



విద్యుత్ సబ్‌స్టేషన్ ని ర్మాణం కోసం శంకుస్థాపన చేసి రెండేళ్లు అవుతోంది. ఇ ప్పటికీ నిధులు మంజూరు కావడం లేదు. సబ్‌స్టేషన్ నిర్మిస్తే ఆరు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తీరుతాయి.

– ముత్యంరెడ్డి, రైతు, కమల్‌కోట్

ప్రతిపాదనలు పంపించాం

మామడ మండలంలో కమల్‌కోట్–ఆదర్శన గర్ గ్రామాల సమీపంలో 11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఉన్నతాధికారులకు ప్ర తిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.

– నాగరాజు, డీఈ, విద్యుత్‌శాఖ, నిర్మల్

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

- మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్



చెక్కులు అందుకున్న వారితో నారాయణరావు

భైంసాటౌన్: ఆపదలో పేదప్రజలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.నారాయణ్‌రావు పటేల్ అన్నారు. ఆదివారం ముధోల్ నియోజకవర్గంలోని 55 మంది లబ్ధిదారులకు తన క్యాంప్ కార్యాలయం లో 55మందికి రూ.25 లక్షల విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేశారు. ఇందుకుగాను సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

తానూరు: భూభారతి చట్టం అమలులో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఈనెల 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ లింగంమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3న వడ్‌ఝరి, ఎల్వత్ గ్రామాల్లో, 4న దాగాం, వాడ వన, 5న ఎల్వి, దౌలతాబాద్, 6న మహలింగి, ఖర్బలా, 9న బోరిగాం(కే), సింగన్‌గాం గ్రామాల్లో.. 10న బోంద్రట్, నందిగాం, 11న ఝరి(బి), మసల్గా, 12న బోల్సా, తొండాల, 13న బెల్‌తరోడా, వడ్‌గాం, 16న బామ్ని, మొగ్లి, 17న ఉమ్రి(కే), జౌలా(కే), 18న బెంబర, కల్యాణి(కుప్టి), 19న భోసి, కోలూరు, 20న హిప్నెల్లి, జౌలా(బి), 21న హంగిర్గా, తానూరు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఏవైనా భూసమస్యలు ఉంటే సదస్సుల్లో దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు సూచించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముధోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899